# ఇన్లాండ్‌లెటర్‌కథలు

## మా ఇంటి మహాలక్ష్మి

స్వామి, ఈ పల్లెటూరిలో నా వైద్యవృత్తిని ప్రారంభిస్తున్నాను. ఈ పల్లె ప్రజలందరి వద్ద మంచి డాక్టరు అని పేరు తెచ్చుకోవాలని దీవించు. మనసులో అనుకుంటూ వెనక్కి తిరిగాడు.

ఎదురుగా బల్లమీద పళ్ళు ఇకిలిస్తూ కనిపించాడు పల్లెటూరి ఆసామి.

ఏమిటి మీ బాధ... కుర్చీలో కూర్చుంటూ అడిగాడు.

బాధ నాక్కాదండీ, మా లక్ష్మి ఉంది చూశారు దానికి. రెండు కాళ్ళు బల్లమీద పెట్టుకుంటూ అన్నాడు.

పేషెంట్ లేకుండా... ఏదో అనబోతుండగా అందుకున్నాడు అతను. మా లక్ష్మికి పిల్లలు వుట్టకుండా ఆపరేషన్ చేయించాలనుకుంటున్నానండి... సిగ్గుపడుతూ అన్నాడు.

నిజంగా... అంటే మొదటి కేసే ఆపరేషన్, మనసులో ఆనంద పడిపోతూ అనుకున్నాడు.

ఏమిటండీ... ఆలోచిస్తున్నారు, అర్థంకాక అడిగాడు ఆసామి.

అబ్బే మరేం లేదు. ముందు నేను అడిగిందానికి సమాధానాలు చెబితే దానిబట్టి ఆపరేషన్ ఎపుడో చెప్తాను.

అలాగేనండీ తలువూతూ అన్నాడు.

మీ లక్ష్మి భర్త పేరేంటీ... పెన్ అందుకుంటూ అడిగాడు.

రాముడండీ... కానీ అతను చేసే పనులన్నీ కృష్ణుడి పనులేండి. గేదె కనబడితే చాలండి, ఎగిరెగిరి పడుతుంది. దాని తస్సాదియ్యా మొన్న బాగా చితగ్గొట్టానండి మీసాలు మెలేస్తూ అన్నాడు.

ఏమన్నావు... అతని మాటలు అర్థంకాక అడిగాడు.

ఆదేనండి, దానికి... ఏదో చెప్పబోతుండగా,

లక్ష్మి మూడు వూటల తిండి బాగా



తింటుందా... కళ్ళజోడు సరిచేసుకుంటూ అన్నాడు.

ఆ విషయం చెబితే మీరు మర్చిపోతారేమోనండి. మా లక్ష్మి రోజుకి పది మోపుల పచ్చగడ్డి. అయిదు గాబుల కుడితి తాగుతుందండి. మరో విషయం చెప్పటం మరిచానండి పాలు మాత్రం అయిదు బకెట్లకు తగ్గకుండా ఇస్తుంది నవ్వుతూ అన్నాడు.

ఆదేమిటయ్యా నేను తిండి అంటే, నువ్వు పచ్చగడ్డి, కుడితి, అంటావేంటి తల గోక్కుంటూ అన్నాడు.

మీరు భలే మాట్లాడుతారండి, గడ్డి మా లక్ష్మి తినక మీరు తింటారా... పెద్దగా నవ్వుతూ అన్నాడు.

గుమ్మం వైపు అలికిడి అవడంతో తల తిప్పి చూసి ఆశ్చర్యపోయాడు.

అరె లక్ష్మి నువ్వు లోపలికి ఎందుకొచ్చావు. డాక్టరు గారితో నేను మాట్లాడుతున్నాను కదా... చిరుకోపం ప్రదర్శిస్తూ అన్నాడు.

డాక్టర్, ఆ పల్లెటూరి ఆసామి వంక, గేదె వంక మార్చి మార్చి చూడసాగాడు.

ఏమి డాక్టర్ అలా చూస్తారు. ఇదే నా లక్ష్మి.. మా ఇంటి మహాలక్ష్మి... గేదెను ముద్దాడుతూ అన్నాడు.

–బానా

## ఏది విత్తిన అదియె పండును

పడుచుదనంతో పరుగెత్తే వీణ, పక్కింటి నవీన. అతుకులబొంతగా వేసుకున్న లంగా, జాకెట్టును చూసి తన కంటె రెట్టింపు ఆడంతో మొగం కళకళలాడుతూన్నది. మసిబట్టలో మాణిక్యం దాగుందని అనుకోక ఎదురుపడినవుడల్లా "దరిద్రం మొగందని ఆ యింట, ఈయింట అంట్లు తోముకుని జీవిస్తూన్న దాని బ్రతుకుపై ఈసడింపు మాటలతో హేళన చేస్తూ పోతూంటె– ఆ మాటలు విని మనసు చెదరగొట్టుకొంటే ఏం లాభం... తన పనేదో తాను చేసుకుంటూ సరిదానికి తపించుకుంటూ పోతే దైవం కరుణించదా అని ముందుకెళ్ళది నవీన

ఇక వీణ తన తండ్రి తానెంత డబ్బు యింటి నుండి తీసుకెళ్ళి బాయ్ ఫ్రెండ్‌కు తగలేసి క్లాసులు యెగ్గొట్టి డ్యూయెట్లు పాడుతూ తిరిగినా– గంటకో డ్రస్సు, డ్రస్సుకు తగిన మేచింగ్ అందాలు చేసుక యెంతసేపు తిరిగినా కన్నవారు తన మాట కాదనరని– నవీనను చూసి వీణా జడలెగవేస్తూ వున్నదాన్నవే గర్వమొలకబోస్తూ పోయేది–



ఇక వీణ తండ్రి పెండ్లికెదిగిన బిడ్డ స్వేచ్ఛను పట్టించుకోక ముడుతలుబడ్డ చర్మనం రేఖలు మునలితనాన్ని వెక్కిరిస్తూ అంగాలు చచ్చుబడినా కన్నెపిల్ల నెడకు తన్నుకునే అలవాటు మరువక మంచం పట్టినా తెల్లబారిన వెంట్రుకల్ నల్ల చేసుకునేది. చూసిన వీణ బాయ్ ఫ్రెండ్స్‌తో నా అందాలను పంచుకోకూడదెందుకని పరుగులు తీసేది. చూసిన తండ్రి మందలిస్తేను నీవు పొక్కమేమోనిలంగచాటు పొంగు మురికి మొగంపై చిట్లినా తుడుచుకునేవాడు– ఏది విత్తిన పండున అదియె నుమ్మి– వివేకానంద వాక్యం నిజం.

జ్యోతిష్యం బాగా తెలిసిన వాడు జిల్లా కలెక్టర్ అయిన రమణ చూపులో నవీన కంట పడగానే తల్లి తండ్రిని పిలిచి బిడ్డను కొడుక్కియ్యమని, భవిష్యత్తు బంగారు బాట పడుతోందని చెప్పనే విశ్వసించిన వారు పూలదండ లేసి పెళ్ళి చేశారు. ముహూర్తబలమేంటో కలెక్టర్ కొడుకు కరుణాధర్‌కు రాష్ట్ర పదవి వరించింది– నవీనను విద్యాధికురాలుగా చేశాడు.

దీనజనోద్ధరణ సేవలో మహా నాయకురాలనిపించుకుంటున్నది.

విచ్చలవిడి స్వేచ్ఛలో వీణా జీవితం బజారు పాలిపైయేగిని రోగం పాలయింది.

మా బిడ్డ మహాజాతకురాలని యితరుల బిడ్డల హేళన చేసే వారి బ్రతుకు బిచ్చపు జోలె చేతికి యిచ్చి చీవాట్లు తినిపిస్తూన్నది. విధి వంచన నుండి తప్పించ చాటుబాటు మేనమామకు అంటగట్టారు! నవీన మహిళోద్ధరణ సేవలోఓ భాగంగా జీవనోపాధిని నూయించింది!

– మణెమ్మ